

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 4 సెప్టెంబర్ 2025















## విద్యార్థిపై అత్యాచారయత్నం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సభ్య సమాజం తలదించుకునే విధంగా ఓ మానవ మృగం విద్యార్థిని పట్ల అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి లో బుధవారం జరిగింది. విద్యార్థిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా... బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతోంది. ప్రతిరోజు పాఠశాలకు బస్సులో వెళ్లి వస్తుండేది. బుధవారం బస్సు కోసం ఎదురుచూస్తోంది. ఇంతలో అదే గ్రామానికి చెందిన ప్రసాద్ (40) విద్యార్థిని పాఠశాల వద్ద తమ ద్విచక్ర వాహనంలో దింపుతానని చెప్పాడు. వివరాలు 2లో

### వైభవంగా గణనాథుని

## రథోత్సవం

మిరియాలు నాణేలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్న భక్తులు 8లో..



## నేనొక ధన పిశాసి!




- అక్రమ కాసులతో ప్రభుత్వ బడిపంతుళ్లను, విద్యాధికారులను వశీకరణ
- శ్యామ్ కోచింగ్ సెంటర్ లీలలు ఇలా వెలుగులోకి...

5లో.

## లాఠీ పదోన్నతి అధోగతి!



వివరాలు 4లో..

## యువతకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో మే,2025 నుండి 2231 పరిశ్రమలకు గాను 2183 అనుమతులు ఇచ్చామని మరో 44 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 46 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 4.43 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 12, వడ్డీ రాయితీ 15, సేల్స్ టాక్స్ రాయితీ 4, స్టాంప్ డ్యూటీ 4, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని,ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ ఆఫ్ ఇండియా అనేది భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వార్షిక వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిజినెస్ రేఫార్మ్స్ యాక్షన్ ప్లాన్) అంశాల ఆధారంగా ఆయా ప్రాంతాల వార్షిక వ్యాపార సౌలభ్యం యొక్క సూచిక. ఇది అమలు చేయడంలో రాష్ట్రాల పురోగతి ఆధారంగా భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమ, అంతర్గత వాణిజ్యం ప్రమోషన్ విభాగం ద్వారా రాష్ట్రాల ర్యాంకింగ్‌ను 2015 నుండి ఇవ్వ బడుతోందని,ఇది పెట్టుబడులను సంస్కరించడానికి, ఆకర్షించడానికి రాష్ట్రాల సుముఖతను ప్రతిబింబిస్తుందన్నారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలకు అనుకూల విధానాలు కలిగిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2024 సంవత్సరమునకు సంబంధించిన ర్యాంకింగ్స్ కొరకై సర్వే ను చేపట్టడము జరుగుచున్నదని, ఈ ప్రక్రియను యందు సేవలు పొందిన వినియోగదారులకు వివరించుటకుగాను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నందు వివిధరకములైన సేవలను 18 ప్రభుత్వ శాఖల ద్వారా పొందటం జరుగుతుందని,ఈ విధానములో నూతన మార్పులు, రాష్ట్ర ప్రభుత్వము నూతనముగా చేపట్టిన సంస్కరణలు గూర్చి పరిశ్రమల శాఖ ప్రతినిధి గా వచ్చిన రాజా హర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమల ప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, ఎల్ డి ఏం రవి కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థిపై అత్యాచారయత్నం

మొదటిపేజీ తరువాయి

తన గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో విద్యార్థిని ప్రసాద్ ద్విచక్ర వాహనాన్ని ఎక్కి కూర్చుంది.కొంత దూరం వచ్చేసరికి ప్రసాద్ మాన వత్వాన్ని మరిచి మృగంలాగా తయారయ్యాడు. మార్గమధ్యంలో ద్విచక్ర వాహనాన్ని సమీప మామిడి చెట్ల మధ్య కు మళ్ళించాడు. బాలికను బలవంతంగా అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో బాలిక నిరాకరించింది. జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపే స్తానని భయపెట్టి తిరిగి బాలికను పాఠశాల వద్దకు తీసుకుని వచ్చి వదిలి వెళ్ళిపోయాడు. తనకు జరిగిన విషయాన్ని తన తోటి విద్యార్థులకు తెలియజేసింది. తోటి విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విషయం చెప్పగా, ప్రధానోపాధ్యాయులు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. దీంతో విద్యార్థిని తల్లి వెదురు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసింది. జరిగిన విషయంపై వెదురుకుప్పం ఎస్సై వెంకట సుబ్బయ్య దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పనపాకం-దోర్నకంబాలలో పొలంబడి

### భూసార ఆధారిత ఎరువులు వాడండి - డా.రామకృష్ణారావు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని "పన పాకం మరియు దోర్నకంబాల గ్రామాలలో పొలం పిలుస్తుంది మరియు గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం ,( డాట్ సెంటర్), చిత్తూరు కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి, సి. విజయ్ భాస్కర్, రైతు సేవా కేంద్రం, దోర్న కంబాల వి. ఎస్.ఎ., షారోన్ మరియు రైతులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ కో ఆర్డినేటర్ డా. ఎ రామకృష్ణారావు మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూసార ఆధారిత ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. వరిలో ఆశించే కాండం తొలిచే పురుగు మరియు ఆకుముడత, అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండు తెగుళ్ల నివారణ గురించి రైతులకు వివరంగా తెలియజేశారు. వ్యవసాయ



అధికారి సి. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ: అన్నదాత సుఖీభవ, పీ.ఎం. కిసాన్, ఈ పంట నమోదు బుకింగు మరియు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించడం జరిగినది.పొలం పిలుస్తోంది కార్యక్రమం తర్వాత వరి పంటను సందర్శన చేసి వరి పంటలో ఆశించే పురుగులు మరియు తెగుళ్ళ నివారణ గురించి డా. ఏ రామకృష్ణారావు రైతులకు తెలియజేశారు.

## 7న రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 7వ తేదీ ఆదివారం స్థానిక శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి పి.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 300 మంది వరకు క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటారని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాతీయ స్థాయిలో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నందు పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ద్వారా రాష్ట్రం నలుమూలల నుంచి ఉత్తమ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు ఒకే వేదిక పైకి వచ్చి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం పొందనున్నారు.ఈ టోర్న మెంట్లో పోటీ చేయడం ద్వారా పాయింట్లు కోసం పోటీ పడుతూ నైపుణ్యం వ్యూహం క్రీడా స్ఫూర్తిని ఆవిష్కరించే ఈ ఈవెంట్ ను నగర ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో అసోసియేషన్ సభ్యులు ఎస్కే హుస్సేన్,రవిచంద్ర, చిరంజీవి పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈగా ప్రసన్నకుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పివి ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం స్థానిక మిట్టూరు లోని ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లాకు చెందిన తాను 1992 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లాలోని పెద్ద తిప్పసముద్రంలో ఆర్ డబ్ల్యుఎస్ ఏఈగా మొట్ట మొదటిసారిగా బాధ్యతలు స్వీకరించానని వెల్లడించారు. ఈ క్రమంలోనే 2005 వ సంవత్సరంలో డిఈగా పదోన్నతిపై కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యానని పేర్కొన్నారు. అనంతరం 2006 సంవత్సరం నుంచి 2022 వరకు క్వాలిటీ కంట్రోల్ విభాగం డీఈగా పనిచేసిన అనుభవముందన్నారు. 2022 వ సంవత్సరాంతంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాలోని రాజంపేటకు బదిలీ అయినట్లు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా ఇన్చార్జి ఎస్ఈగానూ పనిచేస్తున్న తనకు ప్రభుత్వం తాజాగా రెగ్యులర్ ఎస్ఈగా పదోన్నతి కల్పించి చిత్తూరు జిల్లాకు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో దాదాపు 18 సంవత్సరాల పాటు పని చేసిన అనుభవం తాను రానున్న రోజుల్లో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎస్ఈ ఆ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా నూతనంగా ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన పివి ప్రసన్నకుమార్ ను జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు అభినందిస్తూ స్వాగతం పలికారు.

## శ్రీవెంకటసాయి ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు రోడ్డులో శ్రీ పద్మావతి కళ్యాణ మండపం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకట సాయి ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూంను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేత సూర సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై షోరూంను ప్రారంభించి నూతన తన్వాల్ ఎలక్ట్రికల్ బైక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం అధినేత ఆవుల ముని రెడ్డి మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా టు వీలర్స్ మెకానిక్ అనుభవంతో వినియోగదారులకు మరింత సేవలు అందించాలన్న లక్ష్యంతో శ్రీవెంకట సాయి ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూంను ఏర్పాటు చేశామన్నారు. తమ షోరూంలో సరికొత్త అన్వాల్ ఎలక్ట్రికల్ ద్విచక్ర



వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ బైక్ సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా 60 వేల నుంచి 90 రూపాయలకు లభిస్తుందన్నారు. 80 నుంచి 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యం కలిగిన ఈ వాహనంలో 5.6 బ్యాటరీలు పార్లల్ కనెక్షన్ కలిగి ఉందని తెలిపారు. ఈ సదుపాయంతో ఏదైనా ఒక బ్యాటరీ పాడైనప్పుడు ఆ బ్యాటరీని మాత్రం మార్చుకునే సౌలభ్య ఉంటుందని తెలిపారు. తద్వారా ద్విచక్ర వాహనదారులకు ఆర్థిక భారం పడకుండా వెంటనే దానిని సరి చేసుకునే సదుపాయం ఉంటుందని తెలిపారు. పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో రూపొందించిన ఈ సరికొత్త తన్వాల్ ఎలక్ట్రికల్ బైక్స్ వ్యాపారులు ఉద్యోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మణరావు, జలంధర్, ప్రభు, కేశవ, గురు ఆచారి, సభ్యులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా పనిచేసిన కె. సత్యనారాయణ పదవి విరమణ పొందిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా గజమాల వేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. సత్య నారాయణ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అని వార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావి జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, కౌన్సిలర్లు సోము, సురేష్ నాయుడు, సోము మాజీ ఎంపీటీసీ ఉమాపతి, మరియు తిరుపతి గంగమాంబ డైరెక్టర్ నరేష్, సుబ్బు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీకి బుధవారం ఉదయం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఈవో గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామక్రిష్ణ, తిరుమల డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి గణపతి హెూమంలో ఎమ్మెల్యే బొజ్జల దంపతులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం కుమారస్వామి తిప్ప వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద తెలుగుదేశం నేతలు వంకాయలు సిద్దులయ్య, వి హరి బాబులు ఏర్పాటు చేసిన గణపతి హెూమంలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమంలో భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు పిలుపు మేరకు ఈ హెూమానికి వచ్చామని లోకా కళ్యాణం కోసం ఈ హెూమం జరిగిందని ఈ హెూమంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన శిక్షణ తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో గత నెల రోజులు పాటు నిర్వహించిన ఎమ్మెస్ ఆఫీస్ శిక్షణ తరగతులు బుధవారం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ట్రైనర్ రమిజబి పాల్గొని ఎంఎస్ ఆఫీస్ పై, రెస్యూమ్ ప్రేపరషన్, డాకుమెంట్స్ ప్రేపరషన్, ఎక్సెల్ డేటా షీట్, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తదితర అంశాలపై శిక్షణను ఇచ్చారు. ముగింపు కార్యక్రమానికి వర్సిటీ హెడ్ స్పాక్ ప్రొఫెసర్ శోభారాణి హాజరై గత 30 రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో విద్యార్థినిలు ఎమ్మెస్ ఆఫీస్ మెలుకువలపై పట్టు సాధించడం అభినందనీయమన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రతినెల క్రమం తప్పకుండా విద్యార్థులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ఎస్టీయూ మండల అధ్యక్షుడు ఎన్నిక

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల ఎస్టీయు నూతన అధ్యక్షులుగా సుబ్రమణ్య పిళ్ళై ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని నందు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ చేసిన గుణశేఖర్ స్థానంలో దలవాయి పల్లి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న సుబ్రమణ్య పిళ్లైను నూతన అధ్యక్షులుగా,మైనార్టీ కన్వీనర్ గా కె.గొల్లపల్లి పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు సుల్తాన్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికయిన సభ్యులు సంఘ పటిష్ట కు,ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమములో భాష,రమేష్,ప్రమీల కుమారి,గణపతి,రంగనాథ్,ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రి కాకాణిని కలిసిన పెళ్లూరు కోటి రెడ్డి

వాకాడు, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని బుధవారం నెల్లూరు లోని ఆయన నివాసంలో వాకాడు మండలానికి చెందిన వాకాడు మండల బూత్ కన్వీనర్ వైసిపి సీనియర్ నాయకులు పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాలతో సత్కరించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ అధిష్టానం సూచనలను పక్కాగా పాటిస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జి పల్లంపర్తి లోక్ కళ్యాణ్ రెడ్డి, దుగారాజపట్నం వైసీపీ మైనార్టీ నాయకులు ఖాదర్ భాషా, పుట్ట నాగరాజు, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి జాతరకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు ఆహ్వానం

**నగరి, మేజర్ న్యూస్:** నగరి శ్రీ గంగమ్మ తల్లి జాతరకు స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కు ఆహ్వానం పలికిన కమిటీ నిర్వాహకులు. ఉదయం తిరుపతిలోని శాసనసభ్యుడు గాలి భాను ప్రకాష్ ను వారి స్వగృహంలో కలసి రేపు వారం మంగళవారం బుధవారం జరగనున్న గంగమ్మ జాతర మహెూత్స వానికి విచ్చేయాలని జాతర కమిటీ నిర్వాహకులు ఆహ్వానించడం జరిగింది.



## కొడిముద్ద కోసం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలం మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహెూత్సవాలలో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మూలం రాజు భాను ప్రకాష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రోచ్చారణల నడుమ ధ్వజస్తంభానికి పొడువాటి తెల్లటి గుడ్డపై నెమలి వాహనంతో సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ అలంకరించారు. ధ్వజారోహణం సందర్భంగా సంతానం లేనివారు కొడిముద్దను ప్రసాదంగా స్వీకరిస్తే సంతానం కలుగుతుందన్న నమ్మకంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కోడిముద్దను తీసుకునేందుకు పోటీ పడ్డారు. మంగళవారం రాత్రి విఘ్నేశ్వర పూజ, అంకురార్పణతో ప్రారంభమైన బ్రహెూత్సవాలలో బుధవారం ధ్వజారోహణ కార్యక్రమానికి సోమిశెట్టి సుబ్బారావు,చెవుల రోశయ్య శెట్టి కుటుంబం ఉభయకర్తలుగా వ్యవహరించగా,చెన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, ప్రసూనమ్మ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోగా,ఆలయ కమిటీ వసతులు ఏర్పాటు చేసి,తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

**మల్లాం బ్రహెూత్సవాల భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ పరిశీలన**

మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహెూత్సవాలలో భద్రతా ఏర్పాట్లపై గూడూరు డివిస్పి గీతా కుమారి మంగళవారం ఆలయాన్ని సందర్శించి, పరిశీలించారు. బ్రహెూత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపిన డివిస్పి భక్తులు అసౌకర్యాలకు గురికాకుండా క్యూలైన్లు,వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆలయ కమిటీకి సూచించారు. ఆలయ పరిసరాలలో కలియతిరిగి,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. వెంకటగిరి జాతరకు పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది బందోబస్తుకు వెళ్లనున్న నేపథ్యంలో మల్లాం బ్రహెూత్సవాలకు ఆలయ కమిటీ ప్రత్యేకంగా చొరవచూపి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఆమెతోపాటు స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య ఉన్నారు.





## జాతీయ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్న రాగిపాలెం విహాస్

**తిరుపతి, మేజర్ న్యూస్:** ఒడిస్సా రాష్ట్రం కటక్ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ రెండో తేదీ జరిగిన టైక్వాండో కైరోగి పుంసే నాలుగవ సబ్ జూనియర్, సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో తిరుపతికి చెందిన రాగి పాలెం విహాస్ బ్రాంజ్ మెడల్ ను కైవసం చేసుకున్నారు. విహాస్ టైక్వాండో కైరోగి పుంసే సబ్ జూనియర్ అండర్‌– 38 కిలోల బాలుర విభాగంలో ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించి విహాస్ అత్యధిక పాయింట్లతో బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. రాయలసీమ ఉమ్మడి జిల్లాల నుంచి మొట్టమొదటిసారిగా జాతీయస్థాయి టైక్వాండో పుంసే సబ్ జూనియర్ పోటీలకు విహాస్ హాజరై తొలి కాంస్య పతకాన్ని సాధించారు. ఆ విద్యార్థి కాంస్య పతకం సాధించడం పట్ల రాయలసీమ జిల్లాలలోని టైక్వాండో క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారు. ఈ విజయానికి తోడ్పడిన కోచ్ లు, మేనేజర్లు, గోవర్ధన్ పవన్ కుమార్ సాయిరాం రోహిత్ గార్లకు రుణపడి ఉంటానని విహాస్ తెలిపారు. బ్రాంజ్ మెడల్ సాధించిన విహాస్ ను ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.





## సహకార బ్యాంక్ అభివృద్ధికి సహకారం అందించండి

**– డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధికి నూతనంగా ఎంపికైన పిఏసిఎస్ అధ్యక్షులు పూర్తి సహకారాన్ని అందించాలని డిసిసిబి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన పిఏసిఎస్ అధ్యక్షుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల యొక్క ఉద్దేశాన్ని ముందుకు తీసుకుపోయి రైతులకు అవసరమైన రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానంగా బ్యాంకులో ఖాతాదారుల సంఖ్య పెంచడంతోపాటు బ్యాంకు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులందరికీ సహకార కేంద్ర బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందించే ఆదుకోండి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి లక్ష్మీ, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి శంకర్ బాబు, డి ఎల్ సి ఓ వెంకటరమణ ఆడిట్ ఆఫీసర్ నారాయణమ్మ, పాల్గొని నూతన అధ్యక్షులకు సంఘముల యొక్క ఆర్థిక పరిస్థితులు సంఘ అభివృద్ధి సంఘ పరిపాలన వ్యవహారాలపై అవగాహన కల్పించారు.

## టెక్నికల్ సిబ్బంది సమస్యలపై ఆర్జెడీకి వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వ పాలిటెక్నిక్ టెక్నికల్ సిబ్బంది సమస్యలు సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కరించాలని ఆ సంఘం అసోసియేషన్ ప్రతినిధులు సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్ జేడీ నిర్మల్ కుమార్ ప్రియను వినతి పత్రం సమర్పించారు. దీవుల నూతనంగా ఎన్నికైన ఏపీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ టెక్నికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ భాషా, ఉపాధ్యాక్షులు శ్రీహరి కార్యవర్గ సభ్యులు బుధవారం సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్ జేడీ నిర్మల్ కుమార్ ప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. జనరల్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, రేడియో, టీవీ మెకానిక్ విభాగాలకు సంభందించి ప్రమోషన్ల ప్రక్రియపై దృష్టి సారించాలని విన్నవించారు. గత కొన్ని ఏళ్లు ఏళ్లుగా ఎంతో మంది ఉద్యోగులు పలు సమస్యలతో భాదపడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జెడీ స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలపై పైస్థాయి అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆర్జెడిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి నరేష్, సీనియర్ ఇన్స్ట్రక్టర్లు దామోదర్, మహబూబ్ భాష, పాపయ్య, అనిల్, సంఘం సభ్యులు ఉన్నారు.



## రైతులే ఆర్థిక రంగానికి బలం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** విశ్వంలో ప్రతీ జీవికి ఆయువును అందిస్తూ, తమ శక్తియుక్తులను ధార పోసి ప్రకృతిని కాపాడుకుంటూ అటు ఆహార ధాన్యాలను, ఇటు వృక్ష సంపదను ఉత్పత్తి చేసే రైతలే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బలం అని తంగేళ్ళ పాలెం, పిఏసిఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు అమాస రాజశేఖర్ రెడ్డిని చిత్తూరు లోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు కేంద్రం సాయంతో అన్నదాత సుఖీభవ నిధులు ఒక్కో రైతుకు రూ.7000 తొలి విడతగా నేడు విడుదల చేయనుండటం రైతులకు భరోసా కలిగించే అంశమని హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జెండాలో నాగలి గుర్తును పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, తొట్టంబేడు మండల యువజన విభాగం అధ్యక్షుడు చంద్రబాబు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ అధికారి చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాఠీ పదోన్నతి అధోగతి!



## లాఠీ పట్టి మూడు దశాబ్దాలు దాటింది

**రెండు నక్షత్రాల శోభ మూడు నక్షత్రాల మెరుపులతో ఆగిపోయింది.**

**కానిస్టేబుల్ దూసుకొచ్చి సీఐలుగా మెరిశారు.**

**ముందు నుంచి వచ్చిన డీఎస్పీలు ఐజీలుగా మారారు.**

వెనక నుంచి వచ్చిన కానిస్టేబుళ్లు జెట్ స్పీడుతో సిఐలుగా మెరిశారు. పదోన్నతుల్లో 1995 బ్యాచ్ ఎస్సైలు చేసుకున్న పాపం ఏమిటి? పదోన్నతులు రాకుండా ముందుకెళ్లకుండా అడ్డుకుంటున్న, సవాలక్ష సమస్యలు తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే..

**అయ్యా డీజీపీ దొరా.. కరుణించండి మహాప్రభో..**

**30 సంవత్సరాలు, పూర్తయినా కూడా ప్రమోషన్లకు నోచుకోని 1995,1996 బ్యాచ్ ఎస్ఐలు.. మొత్తం సుమారుగా 120 మంది ప్రమోషన్లకు నోచుకోని ఎస్ఐలు తీవ్ర అన్యాయం.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 450 మంది ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత వీరితో పాటు శిక్షణ పొందిన తెలంగాణలో 250 మంది ఎస్సైలుగా విధులు నిర్వహిస్తూ అడ్మినేషన్ గా ప్రమోషన్లు పొంది, అడ్మిన్ ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టారు.**

**అనంతపురం ఏపీ క్రైమ్, మేజర్‌న్యూస్**

పాలకులు మారుతున్నారు కానీ తమ తలరాతలు మాత్రం మారడం లేదని తీవ్ర ఆవేదన, వ్యక్తం చేస్తున్నారు. 1995, 96 బ్యాచ్ ఎస్ఐలు రాష్ట్ర,అధికారుల చుట్టూ రాజకీయ నాయకుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం చేకూరని దుస్థితి ఈ ఎస్ఐలది. కేవలం ఒక్క ప్రమోషన్ తోనే 30 సంవత్సరాలుగా ఉంటున్న పరిస్థితి, ఎస్సైలు 30 సంవత్సరాలుగా సిఐలుగా మాత్రమే ఉన్నారు. వీరిలో కొంతమంది రిటైర్ అయిపోతారు, 2029 లోపు మొత్తం ఎస్ఐలు సిఐలుగా మాత్రమే రిటైర్ అయిపోతారు. వీరితోపాటు గ్రూప్ వన్ ఆఫీసర్లు కానిస్టేబుళ్లు మిగతా ఉద్యోగులందరూ ఐదు ప్రమోషన్లు పొంది తారాస్థాయికి చేరిన పరిస్థితి, ఆంధ్ర ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఇప్పటికైనా పాలకులు మారాలని 1995, 96 బ్యాచ్ ఎస్ఐలకు న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. 1995 కు చెందిన ఎస్సై బ్యాచ్ అధికారులకు ఆంధ్రప్రదేశ్ లో తీవ్ర అన్యాయం. ప్రభుత్వాలు ఎన్ని మారినా వీరికి మాత్రం న్యాయం జరగడం లేదు. 1995,లో ఉద్యోగాలు పొందిన కానిస్టేబుళ్లు ఐదు సార్లు, ప్రమోషన్లు పొంది సీఐలుగా మారారు. 1995,లో ఉద్యోగాలు పొందిన గ్రూప్ 1 అధికారులు ఐదు సార్లు,ప్రమోషన్లు పొంది ఐజి,లుగా విధులు నిర్వహిస్తున్నారు. 1995 బ్యాచ్కు చెందిన ఎస్పీలు, ఐదుసార్లు, ప్రమోషన్లు పొంది, డీజీపీలుగా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్, 1 నుంచి ఆగస్టు 31 వరకు ప్యానెల్ ఇయర్. ప్రతి సంవత్సరం పానెల్ ఇయర్ లో వీరికి ప్రమోషన్లు కేటాయించాలి గత 30 సంవత్సరాలుగా ప్యానల్ ఇయర్‌లో కూడా వీరికి ప్రమోషన్లు ఇవన్నీ పరిస్థితి వీరి ముందు బ్యాచ్ వారికి 2014లో సూపర్ న్యూమరీ పోస్ట్ లు 100 వరకు ఇచ్చారు. ఇపుడు ఆ పరిస్థితి.. లేదు.వీరికి డీఎస్పీలుగా ప్రమోషన్లు ఇవ్వాలంటే కొత్త పోస్టులు లేవని ,అధికారులు పాలకులు. సాకు చూపుతూ సంవత్సరాలు దాటవేస్తూ వచ్చారు. ఇప్పుడు సైబర్ క్రైమ్ వుమన్ డిఎస్పీలు ట్రాఫిక్ డిఎస్పిలు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1995 బ్యాచ్ వారికి ఈ పోస్టులు ఇచ్చిన సుమారుగా 100 మందికి డిఎస్పీలుగా ప్రమోషన్లు ఇవ్వవచ్చు అయినప్పటికీ వీరికి ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉంది, కొన్ని రోజుల క్రితం అనంతపురం పర్యటనకు వచ్చిన లోకేష్ బాబుకు తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సీఐలు లోకేష్ బాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర డిజిపి మంత్రులు ఒక కమిటీ వేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి సీఐలుగా రిటైర్ కాకముందే వీరికి ప్రమోషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్త్రీ శక్తితో దద్దరిల్లిన బోయకొండ

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ



గంగమ్మ దేవస్థానం పాదాల చెంత ప్రస్తుత కూటమిప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళా అభ్యున్నతికి తోడ్పదే విధంగా స్త్రీశక్తి విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరుమండలాలు కలిసి ఏర్పాటు చేసిన స్త్రీశక్తి విజయోత్సవ ర్యాలీ సూపర్ సక్సస్. బోయకొండ ఆర్చి నుండి ప్రారంభమైన ర్యాలీ. తండోప తండోలుగా పాల్గొన్న మహిళలు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెట్టనున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా యువతకు 20లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు ప్రతినెల 3000 రూపాయల నిరుద్యోగ భృతి



కూడా ఇస్తామని టిడిపి ప్రకటిం చింది. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు కూటమి ప్రకటిం చింది. ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు – అన్నదాత పథకం కింద తెలుగుదేశం పార్టీ కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులకు ప్రతిఏటా రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించడం జరిగింది. ప్రతి ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు – తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా ఇస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం – ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమల్లో ఉన్నటువంటి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ కూటమి వెల్లడించింది. ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో ఈ సౌకర్యాన్ని కల్పించనున్నారు. మహిళలు ఆధార్ కార్డు చూపించి రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడి ఎవరికైనా ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా మహిళలు, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, బోయకొండ సుబ్బు, తాహాశిల్దార్ పార్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లిలా మాధవి, వెలుగు ఏపియం సుబ్రమణ్యం, సిసిలు రమేష్, సుగుణ, నాగరత్న, శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కాకాణిని కలిసిన వైసీపీ నాయకులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని బుధవారం నెల్లూరులోని ఆయన నివాసంలో వాకాడు మండలానికి చెందిన వాకాడు మండల బూత్ కన్వీనర్ వైసిపి సీనియర్ నాయకులు పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాలతో సత్కరించి బొకే అందజేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ అధిష్టానం సూచనలను పక్కాగా పాటిస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసు కుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జి పల్లంపర్తి లోక్‌కళ్యాణ్ రెడ్డి, దుగారాజపట్నం వైసీపీ మైనార్టీ నాయకులు ఖాదర్ భాషా, పుట్ట నాగరాజు, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టండి

### మిలాఖత్ అయితే కఠిన చర్యలు... ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిరోధించడానికి కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో నిఘాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ప్రాంతంలో పారిశ్రామికీకరణ కారణంగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు పెద్ద ఎత్తున పనులు, ఇతరత్రా వస్తుంటారని దీంతో ప్రత్యేక నిఘా అవసరం అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన మూలాలు గూడూరు డివిజన్‌లో తేలుతున్నట్లు పేర్కొన్నారు. అసాంఘిక శక్తులతో ఎవరైనా మిలాఖత్ అయితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడం మాఫియా కార్యకలాపాలు మత్తు పదార్థాలు వినియోగంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది చేస్తున్న డ్యూటీలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. గ్రేవ్ కేసులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని కేసులు ఛేదించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి చాలించాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా సాయంత్రం పార్కులలో వాకింగ్ చేస్తున్న వృద్ధులతో, పల్లెల్లో రాత్రి సమయంలో పల్లె ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతూ ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బంది సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన ప్రదేశాలను శుభ్రం చేసి అక్కడ పోలీస్ వారి హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గంజాయి స్థావరాలపై ప్రత్యేకగా నిఘా పెట్టాలన్నారు. గంజాయి కేసులలో జైలుకు వెళ్లి బయటకు వచ్చిన వారిపై నిఘా పెట్టి నిరంతరం వారిని గమనిస్తూ ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగుతున్న వారి వద్ద నుండి ఫింగర్ ప్రింట్స్ చెకింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. రౌడీ షీటర్ శ్రీకాంత్‌కు సంబంధించి తిరుపతి జిల్లాలో నేరసామ్రాజ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సూళ్ళూరుపేటలో జరిగిన కేసుకు సంబంధించి రీ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నమన్నారు. అదేవిధంగా గూడూరు సబ్ డివిజన్‌లో ఇతర రౌడీ షీటర్లపై కూడ నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి నిఘా కోసం ప్రత్యేకంగా డ్రోన్లు కెమెరాలు ఇచ్చామన్నారు. ఈ డ్రోన్ కెమెరాలతో నిరంతరం బీట్లు ఏర్పాటు చేసుకుని గూడూరు సబ్‌డివిజన్లో అసంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ప్రాంతాల్లో పహారాకాస్తున్నామన్నారు. పోలీసుల బీట్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ పహారా బీట్లు గురించి అడిగి తెలుసుకుని, సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ తనిఖీల్లో డిఎస్పీ గీతాకుమారి, సిఐలు శేఖబాబు, కిషోర్ బాబు, ఎస్ఐలు, ఏఎస్ఐలు పోలీసులు ఉన్నారు.





# నేనొక ధన పిశాచి!

## అంతటా ప్రభుత్వ నిబంధనలు తూచ్

ధనం ఇదమ్ జగత్ ఏమో గాని అక్కడంతా ఆ అక్రమ కాసుల వ్యామోహంలో అటు విద్యాశాఖ అధికారులు, పలువురు ప్రభుత్వ బడిపంతుళ్లు డబ్బు డబ్బు డబ్బు అంటూ ఆ ధన పిశాచి వెంబడి పరిగెడుతున్నారు. అంతటా ఆ కోచింగ్ సెంటర్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు తూచ్ అంటూనే పేద విద్యార్థులకు అందాల్సిన ప్రభుత్వ నాణ్యమైన విద్యను కాసు వ్యామోహంతో దూరం చేస్తున్నారు. ఉచిత ప్రమోషనల్ క్లాసులు అంటూనే ఒక్కొక్క ప్రభుత్వ టీచర్ గంటకు రూ.20 వేలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. ఈ విషయం ఆ విద్యాశాఖ అధికారులకు తెలిసిన ఈ ప్రభుత్వ టీచర్లను ఏమీ చేయరు.

**శ్యామ్ సారే అధికారులతో మాట్లాడి మా దగ్గర పనిచేసే టీచర్ లను వదిలేస్తే మీకు కాసులు గిఫ్ట్ లు అందిస్తాం. అని అధికారులను వలలో వేసుకున్నారు. ఈ అధికారులు ధన పిశాచికి వశమై ముందస్తుగా ర్యాంకులు తెలియజేస్తూ ఆయన మాత్రమే సోషల్ మీడియాలో పెట్టాలా ప్రచారాలు చేస్తుండడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఏంటి ఇదంతా అనుకుంటున్నారా 'మేజర్ న్యూస్' గతంలోనే పలు కథనాలు ప్రచురించిన శ్యామ్ కోచింగ్ సెంటర్ లీలలే ఇవి. ఇలా తాజా తాజాగా మరొకటి అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా వెలుగులోకి వచ్చింది.**

**అనంతపురం ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్**

- అక్రమ కాసులతో ప్రభుత్వ బడిపంతుళ్లను, విద్యాధికారులను వశీకరణ
- విద్యాశాఖ ప్రభుత్వ లీకులతో ముందస్తు సోషల్ మీడియాలో ప్రచారాలు
- ప్రభుత్వ పేద విద్యార్థుల నాణ్యమైన విద్యకు విఘాతం
- ఉచిత ప్రమోషనల్, క్లాసులంటూ ఒక్కో గంట క్లాసు చెప్పే టీచర్ కు రూ.20వేలు
- శ్యామ్ కోచింగ్ సెంటర్ లీలలు ఇలా వెలుగులోకి...

**బరితెగిస్తున్న ప్రభుత్వ బడిపంతుళ్లు....** ప్రభుత్వ బడుల్లో పనిచేసే బడిపంతులు ఇతర కోచింగ్ సెంటర్లలోనూ, యూట్యూబ్లో ఆన్లైన్ క్లాసులను నిర్వహించకూడదని ప్రభుత్వం పక్కా నిబం ధనలను విధించింది. ఎన్ని నిబంధనలు ఉన్నా వాటిని పాటించకుంటే జరగ బోయే పరిణామాలు తెలిసిన ప్రభుత్వ బడిపంతుళ్లు అక్రమ సంపాదన కోసం కొందరి వద్ద అర్రులు చాచారని తెలుస్తుంది. ఏ నోటిఫికేషన్ వచ్చినా రాబో తున్న యూట్యూబ్‌లో వ్యూస్ కోసం వాటి ఆధారంగా యాప్‌ల బిజినెస్ కోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార ప్రయోజనాల కోసం రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నిరుద్యోగ అభ్యర్థులను మోసగించే వీరి అబద్ధపు ప్రసంగాలు, నాణ్యతలేని క్లాసులను నమ్ముకుని ఎందరో నట్టేట మునిగిపోతున్నారు.

### ముందస్తు సమాచారంతో నిరుద్యోగ అభ్యర్థులను నిండా మోసం

ఇదే కాదు సుమీ ప్రభుత్వ పరీక్షల నోటిఫికేషన్ వదిలేట ప్పటినుండి ఫలితాలు వచ్చేదాకా మాకు మాత్రమే తెలుసు మేమే పేపర్స్ ఇస్తాము మేము చెప్పినట్టే ప్రభుత్వం విని తీరాల్సిందే అనేలా దొంగల్లా కారు కూతలు కుస్తూ కానిస్టేబుల్, డీఎస్సీ నోటిఫికేషన్ రిజల్ట్ విషయంలో అక్కడి విద్యాశాఖ అధికారులతో కోచింగ్ సెంటర్ కుమ్మక్కై ప్రభుత్వం స్టూడెంట్స్ కు స్కోర్ కార్డు మాత్రమే ప్రకటించినపుడు ఈ శ్యామ్ కోచింగ్ సెంటర్ లాంటివారు ఏకంగా అక్కడి విద్యాధికారులతో ఉన్న ఒప్పందాల కారణంగా మొత్తం డేటా, టాప్ మార్క్స్, టాప్ ర్యాంక్స్, స్టేట్ ఫస్ట్, డిస్టిక్ ఫస్ట్ అని సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం చేయడం చూశాము. అంటే ఏ స్థాయిలో విద్యాధికారులకు వీరితో ఒప్పందం ఉందో తెలిసిపోతుంది. ఆ కోచింగ్ సెంటర్‌లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం చట్ట విరుద్ధంగా వ్యాపారాల యాప్ వివరాలు, యూట్యూబ్ ఛానల్, వాట్సాప్ ఛానల్, కోచింగ్ తదితర వివరాలతో బాహ్య ప్రపంచానికి కనబడుతున్న అట్టి ఉపాధ్యాయులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేవారు కరువయ్యారు. యూట్యూబ్ పబ్లిసిటీ క్లాసులకు ఒక్కో ప్రభుత్వ టీచర్ గంటకు రూ.20వేలు తీసుకుంటునాత్న పైపైకి మాత్రం ఉచిత క్లాసులు, ప్రమోషనల్ క్లాసులు అంటూనే తేలు కుట్టిన దొంగల్లా వివరిం చడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ శ్యామ్ ఏ స్థాయికి దిగజారారంటే డబ్బుంటే ఎవరినై నా కొనొచ్చు ఎలాంటి గోప్య సమాచార మైన రాబట్టొచ్చు అనే ఆలోచనతో నోటిఫికేషన్ నిర్వహించే అధికారులకు ముందుగానే డబ్బులు చేరవేస్తూ అక్కడి విలువైన సమాచారం అందుకుంటూ ఇదే ప్రశ్న ఇదే జవాబు అన్నట్లుగా వ్యవ హరిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు, ముఖ్య అధికారులు ప్రజాప్రతినిధులు ఇలాంటి కోచింగ్ సెంటర్లపై దర్యాప్తు నిఘా సంస్థలతో నిశిత పరిశీలన చేయించి వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# మహిళలను మహారాణులుగా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

### అట్టహాసంగా చిత్తూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేసి



వారిని మహారాణులుగా చూడడమే లక్ష్యంగా భావించిఅన్ని రంగాల లో వారిని రాణిస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నా రు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు మహిళల కేటాయించడం, పార్టీలో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చంనాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. పీసీఆర్‌కూడలిలోని నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి కట్టమంచి లోని మార్కెట్‌యార్డ్ సభా వేదిక వద్దకు ర్యాలీ నిర్వహించారు. సమా వేశంలో చిత్తూరు వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైయ్యాసి ఝాన్సీవెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్‌గా గిరి అనురాధ, మరో 18 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో సహకరించి వారిని ఆర్థికంగా మహారాణులుగా చూడడమే లక్ష్యంగా భావించి వారిని అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారన్నారు. చిత్తూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాలను అందరి సహకారంతో అభివృద్ధి చేసి, మరింత ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కట్టమంచి లోని మార్కెట్‌యార్డ్ స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌యార్డ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లా డుతూ దళారులు, వ్యాపారస్తుల నుంచి రైతులను కాపాడి వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం మార్కెట్ కమిటీలననియమించిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ వెంకటేష్, వైస్ చైర్మన్ గిరి అనురాధలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల పక్షపాతి అనడానికి తామే ఒక నిదర్శనమని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలను అవలంబిస్తున్నా రన్నారు. అలాగే మాకు ఈ పదవులు రావడానికి ప్రత్యేకంగా కృషిచేసిన చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ అలాగే పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, మంత్రి లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్‌కు సైతం అభినందనలు తెలిపారు. సమావేశంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తిరుపతి తెదేపా అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, సింగల్ విండో అధ్యక్షులు ప్రతాప్ నాయుడు, నీరజాక్షులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ కె.రమేష్ నాయుడు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, తెదేపా 32వడివిజన్ అధ్యక్షురాలు హేమావతి, భాజపా, జనసేన నాయకులు చంద్ర ప్రకాష్, అరుణ, కోదండయాదవ్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, మండల, నగర, క్లస్టర్ ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీడీఓలు బాధ్యతగా విధులు నిర్వహించాలి

### కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వివిధ మౌలిక వసతులు కల్పన కొరకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం. జడ్పీ కార్యాలయం లోని ఎన్టీఆర్ సమావేశ మంది రంలో జిల్లాలో 15ఫైనాన్స్ నిధులపై వివిధ మండలాల్లో



ఎలాంటి అభివృద్ధిపనులు చేపడుతున్నారు సంబంధిత ఎంపీడీవోలతో, పంచా యతీరాజ్‌శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ మోహన్ కుమార్, జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండ లాలలో చేపట్టి పలు అభివృద్ధి పనులలో నాణ్యతగా ఉండాలని ఆదేశిం చారు. గ్రామాలలో చేపట్టే పలు అభివృద్ధి పనులు ఆయా గ్రామ సర్పంచులతో చర్చించి, అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుని పోయి పనులు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, గ్రామాలలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కిచెన్ షెడ్లు,ఆరో ప్లాంట్లు, సిసి రోడ్లు ఇతర పనులు వివిధ మండలాలలో ఎలా అమలు చేస్తున్నారు ఆరా తీశారు, వెదురు కుప్పం మండలం, ఐరాల, తవణంపల్లి, శాంతిపురం, గుడిపాల, ఎంపీడీఓ లను ఆరా తీశారు. 24-25 ఆర్థిక సంవత్సరం నందు పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 23వర్కులు పెండింగ్లో ఉన్నాయి. 25-26 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన 119 వర్కులు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరితగతిగా పూర్తిచేయా లని సంబంధిత అధికారు లను ఆదేశించారు. రెండు లక్షల లోపల ఉన్న పిఆర్ శాఖ పనులను త్వరితగతిన పూర్తిచేయా లని ఆదేశించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీకాలనీల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయవలెనని అధికారులను ఆదేశిం చారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం అమలులో భాగంగా జిల్లాలో 16 మండలాలు ఎంపిక చేయడం జరిగిందని ఈ పథకం ముఖ్య ఉద్దేశం 50 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ కులాల జనాభా ఉన్న గ్రామాల సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, వివిధ మండలాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో అల్పపీడనం

వాకాడు, మేజర్ న్యూస్ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బుధవారం మరింతగా బలపడడంతో వాకాడు' మండలం తూపిలిపాళెం వద్ద సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా కనిపించింది. వాయువ్య బంగాళాఖాతంలో మంగళవారం ఏర్పడిన అల్పపీడనం కాస్త క్రమేణ బలపడడంతో సముద్రంలో అలలు అనూహ్యంగా మార్పు చెందుతూ గంటకో రకంగా ఎగిసి పడుతున్నాయి.ఒక్కో సమయంలో అలలు ఉవ్వెత్తున దాదాపు 5 నుంచి 7 మీటర్లు ఎత్తుకు ఎగిసి పడుతున్నాయి. కొన్ని సమయాల్లో అలలేకుండా సముద్రం నిశబ్ధంగా మారుతుంది. దీంతో స్థానిక ప్రజలు, మత్స్యకారులు ఏ క్షణాన: ఏమి జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. సాధారణంగా అల్పపీడనం సమయంలో సముద్రంలో అలలు ఎక్కువగా ఉండడంతోపాటు అది తీరం దాటే వరకు నిరంతరం కెరటాలు ఎగిసి పడుతుంటాయి. ఈ సారి అలా కాకుండా సముద్రం గంట గంటకు మార్పు చెందుతూ భయ భ్రాంతులకు గురి చేస్తుంది. ఉదయం 6 గంటల నుంచి సముద్ర తీరంలో పోరు గాలి నెలకునీ ఉండడంతో ఇసుక రేణువులు గాల్లో కలిసి వీయడంతో తీరానికి వచ్చిన పర్యాటకులు, నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు కల్లల్లో పడి తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ప్రస్తుతం వినాయక చవితి నిమజ్జనాల పర్వం తూపిలిపాళెం సముద్ర తీరంలో కొన సాగుతుంది. అలలు లేని సమయం కొరకు భక్తులు ఎదురు చూసి నిమజ్జన కార్యక్రమం చేపడుతున్నారు. వాకాడు పోలీసులతో పాటు దుగరాజపట్నం మెరైన్ పోలీసులు భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. స్థానిక మత్స్యకారులు వేట నిలుపుదల చేసి తమ వేట సామాగ్రిని ఒడ్డున లంగరు వేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్



కార్వేటినగరం మేజర్ న్యూస్: మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇంటికి సిట్ అధికారులు ఎందుకు వచ్చారు వైసీపీ నాయకులు అందరికీ తెలుసు సిట్ అధికారులు వచ్చినప్పుడు ఇంట్లో సిట్ అధికారుల కాళ్లను నారాయణ స్వామి పట్టుకున్నాడు ఇది వాస్తవం అని అక్కడ జరిగిన సన్నివేశాన్ని మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు దానికి వైసీపీ నాయకులు ఎమ్మెల్యే పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు వైసిపి హయాంలోనే ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా మద్యం మాఫియా అన్ని రకాల మాఫియా జరిగింది. ఎస్ఆర్పురం మండలంలో ఆంజనేయులు స్వామి గుడి ఎదురుగా ఉన్న కొండను గుండు కొట్టించింది. వైసిపి నాయకులు మీరు కాదా మా ఎమ్మెల్యే వచ్చి 16 నెలలు అవుతుంది మీరు పది సంవత్సరాలుగా నారాయణస్వామి ఎమ్మెల్యే గా ఉన్నారు. స్వార్థం కోసం కార్వేటినగరం జడ్పిటిసి పదవి నీ భార్యకు ఇప్పించుకొని స్వార్థ రాజకీయం చేశావు.మా ఎమ్మెల్యే దళితుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, హేమంత్ రెడ్డి సోమశేఖర్ మురళి జగన్నాథం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ క్రీడలో విజయం విద్యార్థుల ప్రతిభ



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక నాయుడు బిల్డింగ్స్ నందు గల విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో బాస్కెట్ బాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం తేజోమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం పుర స్కరించుకుని ఆగష్టు 24, 26 తేదీలలో తిరుపతి లో నిర్వహించిన జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో తమ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గురు చరణ్ టీం విశేష ప్రతిభకనపరిచారన్నారు. ఈ పోటీలలో గెలుపొంది విశాఖపట్నం జిల్లాతో ఫైనల్ ఆడి విజేతగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విజయం విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఎం. తేజోమూర్తి అధ్యాపక బృందం గురు చరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఏర్పేడు పంచాయితీని పరిశీలించిన జిల్లా పంచాయితీ అధికారి

ఏర్పేడు, మేజర్ న్యూస్: ఏర్పేడు గ్రామ పంచాయతీని తిరుపతి జిల్లా గ్రామపంచాయతీ అధికారి సుశీల దేవి సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలో స్వర్ణ పంచాయతీ ద్వారా ఆన్లైన్ లో ఇంటి పన్ను చెల్లింపు విధానాన్ని ప్రజలకు వివరించారు. సర్పంచ్ యన్.శివయ్య, ఇతర ఇతర కొంతమంది గ్రామస్తులు ఇంటి పన్నును ఆన్లైన్ లొ చెల్లించారు. పంచాయతీలో జరుగుతున్నా సర్వేలు పరిశీలించారు. ఆన్లైన్ చెల్లింపు ద్వారా పంచాయతీలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయడం జరిగినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, రమణ కుమార్, ఏర్పేడు, ఆమందూరు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయండి

- మండల, పట్టణ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధాకర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామాలు వారిగా ప్రజా సమస్యలు గుర్తించి ఆ సమస్యలు పరిష్కారానికి మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు కృషి చేయాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పంచాయతీ రాజ్ అతిథి గృహంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు సమస్యలు, గ్రామాలు, వార్డులు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.



## శ్రీశక్తి గణపతికి పంచామృత అభిషేకం



రామచంద్రపురం, మేజర్ న్యూస్: మండలంలోని రాయలచెరువులో వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు బుధవారం శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు 8'వ రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష మొదకాలతో నిర్వహిస్తున్న హోమములో భాగముగా ఏడవ రోజు 11,116 మోదకములతో ప్రసాదించు శ్రీ రాజమాతంగి గణపతి మంత్రహోమం నిర్వహించారు.

## పాడి చెత్తను సేకరించిన వాటి విలువకు తగ్గట్టు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కమిషనర్



కుప్పం, మేజర్న్యూస్:పట్టణ పరిధిలో దలవాయి కొత్తపల్లి ప్రాంతంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని కమిషనర్ శ్రీనివాసరావు నిర్వహించారు.స్థానిక ప్రజల నుండి పొడి చెత్తను సేకరించిన పురపాలక సంఘం అధికారులు వాటి విలువకు తగ్గట్టు నిత్యావసర సరుకులను ప్రజలకు వారు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త రహిత సమాజ స్థాపనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చెత్త సేకరణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గృహిణులు చెత్తను రోడ్లపై వేయకుండా వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణ పరిధిలో ఉన్న 25 వార్డులలో రోజుకు ఒక వార్డు పరిధిలో ఈ వాహనం అందుబాటులో ఉంటుందని, పొడి చెత్తను అందించిన వారికి వాటి విలువకు తగ్గట్టు నిత్యావసర సరుకులు అందిస్తారన్నారు. 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ మాట్లాడుతూ ఆనాడు వైసిపి ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేయడంపై తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, మాజీ సర్పంచ్ డీకేపల్లిమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు సోము తదితరులు పాల్గొన్నారు.

## బమేరిగ ఆనంద రావుకు నాయకులు నివాళులు



గూడూరు, మేజర్న్యూస్: ఎంఎల్సీ మేరిగ మురళీధర్ తండ్రి ఆనందరావు ఉత్తరక్రియలు వైసిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. బుధవారం రాపూరు లోని ఎంఎల్సీ స్వగృహంలో నిర్వహించిన మేరిగ ఆనందరావు ఉత్తర క్రియల్లో పాల్గొన్న నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, పోలుబోయినా అనిల్ కుమార్ యాదవ్, మేకపాటి విక్రం రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, నల్లప రెడ్డి రజిత్ కుమార్ రెడ్డి, పర్వత రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, యల్లసిరి గోపాల్ రెడ్డి, కాకాని పూజిత రెడ్డి,నెల్లూరు జిల్లా నాయకులు సర్వేపల్లి ,గూడూరు ,వెంకటగిరి , నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లాక్ ఫారెస్ట్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది

- మేయర్ డాక్టర్ శిరీష



తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్: వివిఎస్ఆర్ క్రియేషన్స్ పథకంపై త్వరలో ప్రారంభం కానున్న సస్పెన్స్ కమర్షియల్ థ్రిల్లర్ బ్లాక్ ఫారెస్ట్ మూవీ స్క్రిప్ట్ పూజ కార్యక్రమం బుధవారం పుత్తూరు బైపాస్ రోడ్డు అంజారమ్మ కణంలో అంజారమ్మ దేవాలయం అమ్మవారి సన్నిధానంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా క్లాప్ కొట్టి, టీమ్ సభ్యులను, ఆర్టిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వివిఎస్. రెడ్డి, సినిమా దర్శకుడు అనురాగ్ శివ, లీడ్ రోల్ ఆర్టిస్టులు శ్రావణి, తన్వియా, శ్రీలీల,సందీప్ లు పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ బ్లాక్ ఫారెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్టు అవుతుందని, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలో ఈ జోనర్ ఎవరు టచ్ చేయలేరని తెలియజేశారు. ఈ సినిమా ద్వారా దర్శకుడు అనురాగ శివ పెద్ద డైరెక్టర్ అవ్వాలని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ ఈ సినిమా షెడ్యూల్ త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. మా సినిమాకు మేయర్ శిరీష పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రమేష్, తులసి యాదవ్, గంగాధర్ బాబు, హేమా రెడ్డి, వెంకటేశ్వర్లు, యువరాజ్ యాదవ్, సురేంద్ర, దిలీప్, చైతన్య రాజు,పి.వి.రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ అతిథి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విద్యాలయ పాఠశాలను ప్రారంభించడానికి తాత్కాలిక భవనం పరిశీలనలో భాగంగా శ్రీకాళహస్తి తెలుగుగంగ అతిథి గృహాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. విద్యాలయ పాఠశాలకు ఉపయోగకరంగా ఉంటుందా లేదా అని ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగు గంగ బిల్డింగ్ ఫిట్నె స్ పరిశీలించాలని సంబం ధిత అధికారులకు సూచ నలు చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవ హక్కుల సంఘం ముసుగులో బెదిరింపులు



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: తాను జాతీయ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడునని చెప్పుకుంటూ పాలసముద్రం మండలం వన దుర్గాపురం గ్రామానికి చెందిన గురు ప్రసాద్ పలువురును బెదిరించడంతో పాటు అవినీతి అరాచకాలకు పాల్పడుతున్నాడని గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ అలియాస్ సాయి, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, మాజీ మండల అధ్యక్షుడు శీను రాజు బుధవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మానవ హక్కుల సంఘం నేతను అంటూ గురు ప్రసాద్ పాలసముద్రం మండలంలో అనేక అక్రమాలకు పాల్పడ్డాడని గతంలో వైకాపా పార్టీలో ఉంటూ అప్పటిలో ప్రభుత్వ ఉద్యోగులను రాజకీయ నాయకులను ప్రజలను బెదిరింపులకు గురి చేశాడని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సహితం అదే ధోరణిని కొనసాగిస్తూ అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఎవరైనా ఎదిరించి ప్రశ్నిస్తే సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వారిపై తప్పుడు ఫిర్యాదులను ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. గురు ప్రసాద్ మామిడి రైతు కానప్పటికీ కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు కల్పించిన కిలో నాలుగు రూపాయల సబ్సిడీని కాజేయడంలో భాగంగా ఇతర రాష్ట్రాల నుంచి 18 టన్నుల తోతాపూరి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించి లబ్ది పొందాలని యత్నిస్తున్నాడన్నారు. మానవ హక్కుల సంఘం నేతనని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్న గురు ప్రసాద్ పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# శివయ్య సేవలో హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు హర్యానా రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, దీపేందర్ సింగ్ హుడా, ఎంపీ వరుణ్ చౌదరి, ఎంపీ, జై ప్రకాష్, ఎంపీ, సత్పాల్ బ్రహ్మచారి, ఎంపీ, భరత్ భూషణ్ భాత్రా, ఎమ్మెల్యే, సుభాష్ చంద్ర భాత్రా, మాజీ మంత్రి, ఆనంద్ సింగ్ డాంగీ, మాజీ మంత్రి, సుబ్బీర్ కటారియా, మాజీ మంత్రి వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలకు ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి, పట్టణ తెలుగుదేశం నాయకులు లక్కమనేని మధు, రవీంద్రబాబు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా సంపత్ కుమార్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ హాజరయ్యారు. చైర్మన్ సంపత్ కుమార్, ఆలయ అర్చకులు శివ కుమార్ గురుకుల్ సుధాకర్ స్వాములు ప్రమాణ స్వీకారం చేయించి స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సుబ్బారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్వాధీనం... నలుగురు అరెస్ట్



**పలమనేరు మేజర్ న్యూస్:** గంజాయి స్వాధీనం నలుగురిని అరెస్ట్ చేసిన సంఘటన పట్టణ సమీపంలో చోటుచేసుకుంది చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.... పుంగనూరు టౌన్ షావలి స్ట్రీట్ చెందిన షేక్ సుల్తాన్ భాష (29 ) పుంగనూరు టౌన్ చెందిన ఖాజా (29) పుంగనూరు మండలం రామసముద్రం దిగువపేట్ చెందిన బర్మా సయ్యద్ జుల్వా( 28) సయ్యద్ మహమ్మద్ ఇస్మాయిల్(27) దిగువపేట్ రామసముద్రం మండలం అన్నమయ్య జిల్లాకు చెందిన వారిని నలుగురిని గంజాయి 4 కేజీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారు పలమనేరు సర్వేస్ రోడ్డు దక్షిణ వైపు ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారందరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు పలమనేరు అర్బన్ సీఐ మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ రూరల్ సీఐ పరశురామ్, ఎస్సై లోకేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణాలపై జిఎస్టి అధికారులు ఆకస్మిక తనిఖీలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలో బుధవారం జిఎస్టి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న బంగారు దుకాణాలపై దృష్టి సారించిన అధికారులు, వ్యాపార లావాదేవీలు, జీఎస్టీ చెల్లింపులు, ఇతరత్రా నిబంధనల అమలు తీరును పరిశీలించారు. ముఖ్యంగా ఎస్ ఆర్ జువెలరీ దుకాణంలో అధికారులు సుదీర్ఘంగా తనిఖీలు చేపట్టారు. దుకాణంలోని అమ్మకాలు, కొనుగోళ్లు, స్టాక్ రిజిస్టర్లు, జీఎస్టీ బిల్లులు, ఇన్వాయిస్‌లు వంటి పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. జీఎస్టీ అధికారుల తనిఖీల సమాచారం పట్టణంలోని ఇతర బంగారు దుకాణాలకు తెలియడంతో, అప్రమత్తమైన పలువురు వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసివేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అధికారుల తనిఖీల నేపథ్యంలో పట్టణంలోని బంగారు వ్యాపారస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. జిఎస్టి అధికారులు ఎక్కడెక్కడ తనిఖీలు చేస్తున్నారోతెలుసుకునేందుకు వ్యాపారస్తులు ప్రయత్నించారు. జిఎస్టి అధికారులు తనిఖీల అనంతరం పూర్తి వివరాలను వెల్లడించలేదు. తనిఖీల్లో ఏమైనా అవకతవకలు బయటపడ్డాయా లేదా అనేది తెలియాల్సి ఉంది.




# మెడికల షాపులపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు మెరుపు దాడి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** మెడికల షాపులపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు బుధవారం మెరుపు దాడి చేశారు, తిరుచానూరు లోని పద్మావతి ఇంటిగ్రేటెడ్ పోలీ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న శ్రీ పద్మావతి ఫార్మసీపై దాడి నిర్వహించారు. ఈ ఫార్మసీ లో అబార్షన్ మందులు (Abortifacients)NRx డ్రగ్స్ను సరైన కొనుగోలు రికార్డులు లేకుండా నిల్వచేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డా. ఎం.శైలజ (హెూమియోపతి వైద్యురాలు) ను విచారించగా తన వద్దకు వచ్చిన రోగులకు అబార్షన్ మందులను వినియోగిస్తుందని తేలింది. ఈ విషయం పై దర్యాప్తు కొనసాగుతోంది.దాడి సమయంలో 15 ఇన్వాయిస్‌లు స్వాధీనం చేసుకోబడ్డాయి. వీటిలో అబార్షన్ NRx మందులను తిరుపతిలోని వివిధ ఏజెన్సీల నుండి కొనుగోలు చేసినట్లు తేలింది. 18 రకాల మం దులు కొనుగోలు ఇన్వాయిస్ లేకుండా నిల్వ ఉంచబడినందున స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో చిత్తూరు తిరుపతి గ్రామీణ డ్రగ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్, తిరుపతి సిహెచ్. హరిప్రసాద్ మాట్లాడుతూ, అబార్షన్ మందులను సరైన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే ఫార్మసిస్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, కాస్మెటిక్స్ చట్టం ప్రకారం అన్ని ఫార్మసీలు సరైన రికార్డులు నిర్వహించాలని సూచించారు.



# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

**పలమనేరు మేజర్‌న్యూస్:**గంగవరం మండలంలో ని కూచిపూడి అకాడమీ డాక్టర్ రజిని ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనను చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కాణిపాక వర సిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనను అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలమనేరు నుండి వెళ్లిన బృందం వారు అక్కడ ప్రదర్శన చేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు వచ్చిన ప్రజలందరూ ఈ ప్రదర్శనను చూసి ఆలపించారు.నృత్య ప్రదర్శన ప్రదర్శించిన అందరికీ సర్టిఫికెట్లను అందించడం జరిగిందన్నారు.

# మహిళను చంపి ఆత్మహత్యగా చిత్రీకరణ



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్ :** ఎస్ఆర్ పురం మండలం పాత పాలెం గ్రామంలో రాధా కూతురు పూజ (27) 17 ఆగస్టు 2025 న అదే గ్రామానికి చెందిన లేట్ రవి కొడుకు సి భాస్కర్ (30) మాట్లాడాలని చెట్ల పొదల్లోకి రమ్మనగా పూజ వెళ్లగా భాస్కర్ పూజని కొట్టి గొంతు పిసికి చంపి మరణించిన తర్వాత ఆమె వద్ద ఉన్న చున్నీతో మెడకు వేసి అక్కడే ఉన్న కానగ చెట్టుకు ఉరి తీసి ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి పారిపోయాడు. పూజ చనిపోయిన విషయం తెలుసుకున్న బంధువులు అక్కడికి వెళ్లి ఉరేసుకుని చనిపోయింది అని అనుకొని పూజ బాడిని తీసుకొని గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులందరూ మాట్లాడుకుని పోలీస్ కేసు పెడితే బాడీని పోస్టుమార్టం చేసి కోస్తారని ఆ విధంగా చేయడం కుటుంబ సభ్యులకి నచ్చక పోలీసులకు చెప్పకుండా పూజ అత్తగారు ఊరైన యాదమూరి మండలం వరదరాజుల పల్లి కి తీసుకొని వెళ్లి దహన కార్యక్రమాలు చేసి మృతదేహాన్ని ఖననం చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకి పాతపాలెం గ్రామంలో భాస్కర్ పూజని హత్య చేసినట్లు పుకార్లు రాగా పూజ తల్లి గ్రామ పెద్ద మనుషులు దగ్గరికి వెళ్లి న్యాయం చేయమని కోరగా గ్రామ పెద్దమనుషులు గ్రామస్తుల సమక్షంలో భాస్కర్ ని నిలదీయగా భాస్కర్ తనే పూజ ని చంపినట్లు నేరాన్ని అంగీకరించి అక్కడి నుంచి పారిపోయాడు. ఆ తర్వాత పూజ తల్లి రాధా ఎస్ఆర్‌పురం పోలీస్ స్టేషన్‌లో పై విషయం గురించి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయిని ఈరోజు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించడం జరిగింది. నేరం చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని నగిరి డిఎస్పి మహమ్మద్ అజీజ్ తెలిపారు.

# ఈ నెల 6 వ తేది ఇంటర్ అడ్మిషన్ ఫీజు చెల్లింపుకు ఆఖరి తేదీ

**డి ఐ ఈ ఓ రఘుపతి**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఈ నెల 6 వ తేది ఇంటర్ అడ్మిషన్ ఫీజు చెల్లింపుకు ఆఖరి తేదీ అని డి ఐ ఈ ఓ రఘుపతి తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి ఐ ఈ ఓ రఘుపతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, ఒకేషనల్ ఇంటర్ జూనియర్ కాలేజీ లో అడ్మిషన్ అయిన విద్యార్థులు ఈ నెల 6 వ తేది నాటికి ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు.

# "జనసేన"ను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడమే ధ్యేయం

**-డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతిసిటీ, మేనేజర్‌న్యూస్:** జనసేన పార్టీని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాలలో బలోపేతం చేయడమే తమ ధ్యేయమని ఆ పార్టీ పీఏసీ సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబుతో కలిసి మాట్లాడారు.తాజాగా విశాఖపట్నంలో జరిగిన "సేనతో..సేనాని" మూడు రోజుల కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందన్నారు.ఈ మూడు రోజుల సదస్సులో తమ పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలో మార్గ నిర్దేశకాలు ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్ర హెూం మంత్రి అమిత్ షా తో చర్చించి తమ అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయడం జరిగిందన్నారు. సుగాలి ప్రీతి హత్య విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వంలో లక్షలాదిమంది జనసైనికులతో కలిసి ఆ కుటుంబానికి అండగా నిలవడం జరిగిందన్నారు.ఆ ప్రభుత్వంలో న్యాయం జరగనందున తమ కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం సుగాలి ప్రీతి హత్య విషయంపై సిబిఐ విచారణకు ఆదేశించడం జరిగింద న్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేయగల శక్తివంతుడిగా ఎదగడం అభినందనీయ మన్నారు. పవన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తన సొంత డబ్బులను ఆత్మహత్యలు చేసుకున్న వందలాది కౌలు రైతుల కుటుంబాలకు కుటుంబానికి లక్ష చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ధర్మకర్తల మండలి చైర్మన్ గా జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు పేరును తాము సిఫార్సు చేయడం జరిగిందన్నారు.తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కూడా తన సమ్మతి తెలుపుతూ లేఖను ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.

# పోలేరమ్మ జాతరపై సమీక్ష సమావేశం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పట్ట ణంలోని పింజల వీరయ్య కళ్యాణ మండపం నందు ఈ నెల 10, 11వ జరుగు శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ జాతర కు సంబంధించి అధికారుల సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ ,జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డియస్పీ గీతా, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గున్నారు. ఈ సందర్భంగా వెంకటగిరి పోలేరమ్మ జాత రకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు లక్షలలో వస్తారని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది కలగకుం డా జాగ్రత్తగా జాతర నిర్వహించాలని తగు సూచనలు అధికారులకి చెప్పారు. సమావేశం కు వచ్చిన పలు పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలను వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రోన్ కెమెరాలతో ప్రతిదీ గమనిస్తుంటామని తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్లు కూడా పెడతామని ఎవరికి ఎలాంటి సమాచారం, సహాయం కావాలన్నా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పోలేరమ్మ జాతర ఈసారి కూడా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులు పాల్గున్నారు.

# వైభవంగా గణనాథుని రథోత్సవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గత ఆగస్టు 27 వతేది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి వారికి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు స్వామివారికి ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వాలంకర శోభితుడైన స్వామి వారిని భక్తులు ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమానికి కాకర్లవారిపల్లి గ్రామానికి చెందిన కీర్తి శేషులు కె.ఎత్తు రాజులునాయుడు వారి జ్ఞాపకార్ధం కుమార్తె కె.మీనా కుమారి భర్త లేట్ యన్.శివప్రసాద్ నాయుడు, కాణి పాకం గ్రామానికి చెందిన మాజీ వివెం కె.చంద్రశేఖర్ రెడ్డి మాజీ వివెం వారి జ్ఞాపకార్ధం కె హరిప్రసాద్ రెడ్డిలు ఉభయదార్లుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదార్లు వరుస ఉభయం తీసుకరాగ స్వామివారి మూలవీరట్‌కు, ఉత్సవమూర్తులకు ఘనంగా వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతోఅభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పరిమిళ విదేశ పుష్పలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వామి వారి రథంపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి వారిఉత్సవ మూర్తులను ఉంచివేదపండితులచే మంత్రోచ్చార నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ స్వామి వారి రథానికి ఆలయ ఈవో పెంచల కిషోర్ లు చేతులు మీదగా ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి రథాన్ని కొంత దూరం లాగి ప్రారంభించారు. అలాగే సాయంత్రం ఉభయదార్లు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు, వేదపండితులు రథం వద్ద ప్రత్యేక పూజలు చేసి భక్తుల గణేష నామస్మరణ మిన్నంటుతుండగా స్వామి రథాన్ని కాణిపాకం పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. ఈమేరకు గజ, తురగ, అశ్వ,వృషభ, పదాతి దళాలు ముందు కాదులుతుండగా భామచంచలుపేలుస్తూ చెక్క భజనలు,కోలాటాలు, కీలు గుర్రాలు, వంటి ప్రదర్శనలు, కాణిపాకం మాడ వీధులలో ఊరేగించారు. భక్తులు స్వామి వారి రథం పై బోరుగులు, మిరియాలు, చిల్లర నాణేలుచల్లి తమ మొక్కుబడులు ను తీర్చుకున్నారు. మనరాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు,కర్ణాటక,కేరళ మహారాష్ట్ర, తెలంగాణా, వంటి పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి రావడం చేత కాణిపాకం పురవీధులలో భక్తులురద్దీతో కిక్కిరిసి పోయాయి. రథోత్స వంకు తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా సూపర్ డెంట్ ఆఫ్ పోలీసు మణికంఠ చెందోలు ఆదేశాలు మేరకు చిత్తూరు డిఎస్పీ సోమనాద్, పూతలపట్టు సిఐ కృష్ణా మోహన్, చిత్తూరు వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు, చిత్తూరు వెస్ట్ సిఐ పర్యవేక్షణలో కాణిపాకం ఎస్ఐ నరసింహులు, తవణంపల్లి ఎస్ఐ చిరంజీవిలు భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా భక్తులు సౌకర్యార్థం తిరుపతి, కాణిపాకం, చిత్తూరు నుంచి కాణిపాకంకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓలు రవీంద్రబాబు, హరిమాధవ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, ధనపాల్, ప్రదాద్, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ప్రధాన అర్చకులు సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్, రాఘవేంద్ర, బాల సుబ్రమణ్యం, ధర్మేశ్వర్ గురుకుల్, శివ కుమార్, ఉన్నికృష్ణ, రవి, ఆలయ సిబ్బంది, ఉభయదార్లు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి న భక్తులు పాల్గొన్నారు.











# శ్రీవారి సేవా ట్రైనర్స్, గ్రూప్ సూపర్ వైజర్లకు నూతన సాఫ్ట్‌వేర్

## పారదర్శకంగా తిరుమలలో బిగ్, జనతా క్యాంటీన్లు కేటాయింపు
## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్ వైజర్లు,



ట్రైనర్స్‌తో నిరంతర శిక్షణ ఇవ్వనున్నట్లు, ఇందుకోసం నూతన సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. అదేవిధంగా తిరుమలలో పారదర్శకంగా బిగ్, జనతా క్యాంటీన్లు కేటాయించినట్లు ఛైర్మన్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో బుధవారం ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సివిఎస్వో మురళికృష్ణతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టీటీడీలోని శ్రీవారి సేవలో పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. శ్రీవారి భక్తులకు స్వచ్ఛంధంగా సేవలు అందించేందుకు శ్రీవారి సేవను 2000 సంవత్సరంలో కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా తిరుమలలో ప్రారంభించారన్నారు. శ్రీవారి సేవ ప్రారంభించి ఇప్పటికే 25 సంవత్సరాలు పూర్తి కావస్తోందని, ఈ 25 సంవత్సరాలలో తిరుమల, తిరుపతిలలో దాదాపు 17లక్షల మంది శ్రీవారి సేవకులు స్వచ్ఛంధంగా శ్రీవారి సేవలో పాల్గొన్నట్లు చెప్పారు.శ్రీవారి సేవకులకు శ్రీవారి దర్శనం, లడ్డూ ప్రసాదం, వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. రోజుకు దాదాపు 3,500 మంది శ్రీవారి సేవకులు తిరుమలలోని అన్ని విభాగాలలో తమ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈఓ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, తిరుమల పవిత్ర కాపాడటంలో భాగంగా గత 14 నెలలుగా టీటీడీలో అనేక సంస్కరణలు చేపట్టిందని ఈఓ జె.శ్యామలరావు అన్నారు. ఇందులో భాగంగా క్యూలైన్లు, పారిశుద్ధ్యం, కల్యాణకట్ట, లగేజి కౌంటర్లు, అన్నప్రసాదాలు, శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నామన్నారు. లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యత, రుచిపై భక్తుల నుండి ప్రశంసలు అందుతున్నదన్నారు. శ్రీవారి సేవకులట్రైనర్స్‌కు ఐఐటి అహ్మదాబాద్, డైరెక్టర్ ప్లానింగ్ వారి ఆధ్వర్యంలో సేవకులకు సంయుక్తంగా శిక్షణ ఇచ్చేందుకు టీటీడీ చర్యలు చేపట్టిందన్నారు. ఈ శిక్షణలో ప్రధానంగా శ్రీవారి వైభవం, తిరుమల ప్రాముఖ్యత, భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలు, సేవాతత్వం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**గ్రూప్ సూపర్ వైజర్స్...** ఈ విభాగంలో 45-65 సంవత్సరాల వయసు ఉన్న శ్రీవారి సేవలు తమ పేర్లను నమోదుచేసుకోవాలి. తిరుమలలోని వివిధ విభాగాలలో సేవకులు అందించే సేవలను వీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి గ్రేడింగ్ రూపంలో అధికారులకు నివేదిస్తారు. తద్వారా సేవకులు మరింత క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. వీరి సేవా కాల పరిమితి 15 రోజులు, 30 రోజులు, 90 రోజులు, విద్యార్హత: కనీసం డిగ్రీ పూర్తి చేసి ఉండాలి

**ప్రొఫెషనల్‌సేవ....** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టిటిడి లోని స్విమ్స్, బర్డ్, ఆయుర్వేద, చిన్నపిల్లల ఆసుపత్రి, అశ్వినీ ఆసుపత్రులలో శ్రీవారి సేవద్వారా రోగులకు ఉచితంగా సేవలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

**ఎన్.ఆర్.ఐ సేవ...** విదేశాలలో ఉన్న ఎందరో ఎన్.ఆర్.ఐ నిపుణులు శ్రీవారి సేవలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. వివిధ వృత్తులలో ప్రావీణ్యం కల్గిన నిపుణులకు శ్రీవారి సేవకు అవకాశం కల్పిస్తున్నాం.

**పారదర్శకంగా బిగ్, జనతా క్యాంటీన్లు కేటాయింపు: అదనపు ఈఓ...** తిరుమలలో పారదర్శకంగా బిగ్ మరియు జనతా క్యాంటీన్లు కేటాయించినట్లు, ఇందుకోసం నూతన పాలసీ తయారు చేసి, నిపుణుల కమిటీతో ఆయా సంస్థల కార్యకలాపాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన సంస్థలకు మాత్రమే క్యాంటీన్లు కేటాయించినట్లు అదనపు ఈవో వెంకయ్య చౌదరి చెప్పారు. ఆయన మాట్లాడుతూ. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆహార అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం పది (10) బిగ్ క్యాంటీన్లు మరియు ఆరు (6) జనతా క్యాంటీన్లు ఉన్నాయన్నారు. భక్తులకు మరింత రుచికరమైన, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని టీటీడీ దేశంలోని ప్రముఖ ఆహార పదార్థల తయారీ సంస్థలకు ద్వారా పారదర్శకంగా కేటాయించిందన్నారు. టీటీడీ నూతన విధానాన్ని రూపొందించిందని, అందుకు అనుగుణంగా నిపుణుల కమిటీ ఆహార పదార్థాల నిణ్యాత ప్రమాణాలలు, ఇతర అంశాలను పరిశీలించిందని చెప్పారు. ఇందులో భాగంగా సదరు సంస్థలు లాభాపేక్ష లేకుండా భక్తులకు సేవలందించేందుకు ముందుకు వచ్చాయన్నారు. ప్రస్తుతం 5 బిగ్, 5 జనతా క్యాంటీన్లకు 2025 జూన్ 14వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి, సీల్డ్, దరఖాస్తులను టీటీడీ ఆహ్వానించిందని, ఇందులో టీటీడీ నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిశీలించి క్రింది సంస్థలకు కేటాయించినట్లు వివరించారు.

## మహిళా వర్సిటికి ఇండో కెనడియన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి శాస్త్రి హిందూ కెనడియన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్టు లభించిందని విసి ఉమ తెలిపారు. దేశం నుండి 30 యూనివర్సిటీలు ఈ ప్రాజెక్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో జాదవ్పూర్ యూనివర్సిటీ, స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యం, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, నాలుగు యూనివర్సిటీలు ఎంపికయ్యాయన్నారు. ఈ ఇంటర్నేషనల్ ప్రాజెక్టు రెండు సంవత్సరాల కాల వ్యవధితో ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ అనే థీమ్ పైన కమ్యూనిటీ హెల్త్ అండ్ న్యూట్రీషియన్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఫ్యాకల్టీ స్టూడెంట్స్ కెనడా భారత మధ్య ప్రయాణించనున్నారు. అలాగే కెనడా నుండి మహిళయూనివర్సిటీకి కెనడాకు ఎక్స్ఛేంజ్‌ప్రోగ్రాం జరుగుతాయన్నారు. ఈ మేరకు బుధవారం మహిళా వర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి మీడియాకు వెల్లడించారు. ఇంటర్నేషనల్ ప్రాజెక్టు లభించడంతో అధ్యాపకులకు, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116

## యువకుడి మృతదేహానికి పలువురు నివాళులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని స్వర్ణముఖి అపార్ట్మెంట్ దగ్గర మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దువ్వూరు చెర్రీ మృతి చెందడంతో బుధవారం మోదుగుల పాళెం గ్రామంలో యువకుడి మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. ఈ సందర్భంగా సూళ్లూరుపేట చెంగాలమ్మ దేవస్థానం బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి,సూళ్లూరుపేట మునిసిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కలత్తూరు రామ్మోహన్ రెడ్డి, కలత్తూరు శేఖర్ రెడ్డి మోదుగుల పాళెం గ్రామానికి విచ్చేసి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇరుగు వెంకట సుబ్బయ్య,కోడిపిల్ల బాబు తదితరులు ఉన్నారు.

## సుబ్బరామిరెడ్డికి శ్రద్ధాంజలి - కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని నిడిగింటి సుబ్బిరామిరెడ్డి మృతి వార్త విన్న వెంటనే శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ వీరాభిమాని నిడిగింటి సుబ్బరామిరెడ్డి హఠాన్మ రణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మం డల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు ఆంటోనీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్వేటినగరం మండల సర్వసభ్య సమావేశం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో గురువారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం హాజరయ్యే అధికారులు పూర్తి నివేదికతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

## ఘనంగా వైసీపీ నేత కోగిల సుబ్రహ్మణ్యం జన్మదినం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులకు జన్మదినం శు భాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ.. కుటుంబం అష్ట ఆయురారోగ్యాలతో స్వామి అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని దీవించారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి నాయకులు పెరుమాల్ రెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుబ్బరామిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన వైఎస్ఆర్ పార్టీ నేత అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం సుబ్బరామిరెడ్డి అనారో గ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యున్ని పరా మర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ,శ్రీవారి సురేష్, ఉత్తరాది శర వణ కుమార్, కంట ఉదయ్ కుమార్, ఆంపాలం చిట్టి తదితరులు సంతాపం తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా డా. యన్ సుబ్రహ్మణ్య శర్మ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జడ్పీ హైస్కూల్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు



డా.సుబ్రహ్మణ్య శర్మని ప్రభుత్వం ఎంపిక చేసింది. వారు పలు ప్రభుత్వ కార్యక్రమాలలో రిసోర్స్ పర్సన్‌గా వ్యవహారించారు. విద్యార్థులకు క్లిష్టమైన భౌతికశాస్త్ర అంశాలను ప్రయోగాలు ద్వారా బోధించడంలో సిద్ధహస్తులు. ఎస్వీ సైన్స్ క్లబ్, నిర్వహించిన అనేక శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని, అభిరుచిని కల్గించేలా బోధించేవారు. సైన్స్ ఫెయిర్స్, ఇన్స్ పైర్ ఎగ్జిబిషన్ లలో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని రాణించేటట్లు వారిని తీర్చిదిద్దారు. ఎన్.ఎం.ఎం.ఎస్ లాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి స్కాలర్షిప్ వచ్చే విధంగా తీర్చి దిద్దారు. అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్విఘ్నంగా, నిరాటంకంగా నిర్వహించడంలో సిద్దహస్తులు. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించడం హర్షణీయం. వారికి ఎస్ వి సైన్స్ క్లబ్, తిరుపతి జిల్లా తరపున హార్థిక శుభాకాంక్షలు తెలియజశారు.

# రాష్ట్రంలో రావణ రాజ్యం నడుస్తుంది

### - రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కోటీశ్వరుల ప్రభుత్వంగా మారింది ..
### - మాజీ మంత్రి చింతామోహన్




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి లేక ఎంబీఏ ఎంసీఏ చదివిన గ్యాడ్యూటి చేసిన నిరుద్యోగులు పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ ఆరోపించారు. బుదవారం సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రామ రాజ్యం పాలన కాదు ని రావణ రాజ్యం నడుస్తుందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మట్టి. ఇసుక. మాఫియా ఆగడాలను అరికట్టడానికి ఏలాంటి చర్యలు తీసు కోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చినటువంటి దుగరాజపట్నం వాడరేవును అలాగే మన్నవరం బెల్ కంపెనీని అడ్డుకోకుంటే ఈరోజు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం ఉంటుందని తెలిపారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 14:30 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని ఆ రుణమాఫీ ఎవరికి చేశారని, రైతులకు గాని పేదలకు గాని చేయలేదని దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తుందని అన్నారు. రాష్ట్రంలో వాట్సాప్ ప్రభుత్వం కాదు వాటాల ప్రభుత్వంగా మారిపోయిందని చింతా మోహన్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో అంతరిక్ష 2కే 25 ఘనంగా ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సింపోజియం అంతరిక్ష 2కే 25 బుధవారం,గురువారం రెండు రోజుల పాటు ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 140 పైగా విద్యార్థులు హాజరై, తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన (డైరెక్టర్, అడ్మిషన్స్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి సెల్, జెఎన్ టియూఎ అనంతపురం)డా. ఏ.సురేష్‌బాబు మాట్లాడు తూ విద్యార్థులు ప్రస్తుత కాలంలో ఎదురవు తున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి పోటీపడే సృజనాత్మక పరిష్కారాలు కనుగొ నాలని సూచించారు. కొత్త నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా జ్ఞానం పెంపొందిం చుకోవడం, దాని ఆధారంగా సుస్థిరమైన వృత్తిని నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. అనంతరం వైస్ చైర్మన్ డా. సునీల్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా కార్యక్రమాలతో పాటు ఇలాంటి సింపోజి యంలలో పాల్గొని ఆలోచనల మార్పిడికి, జ్ఞాన సముపార్జనకు ప్రయత్నం చేయాలని అన్నారు. ఇలాంటి చర్యలు కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా వ్యక్తిగత సంబంధాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సింపోజియంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్స్, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్స్, టెక్నికల్ క్విజ్ వంటి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. తమ ప్రతిభను ఎత్తి చూపుతూ, సాంకేతిక నైపుణ్యాలతో పాటు సృజనాత్మక ఆలోచనలను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డా. సుధాకర్ బాబు బహుమతులను బహుకరించారు. ప్రతి ఒక్కరూ తమ విజయవంతమైన విజయానికి నిర్దిష్టమైన ప్రణాళిక ,కృషి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. భాస్కరన్,విభాగాధిపతి డా. కె లోగేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పేద మైనారిటీల విద్యాభివృద్ధికి కృషి చేస్తా:ఎన్నారై షేక్ బాబు నూరుద్దీన్

**- కలిచేడు మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న చిట్టమూరు మైనారిటీ నాయకులు**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతుగా సొంత నిధులను ఖర్చు చేస్తానని ఎన్నారై షేక్ బాబు నూరుద్దీన్ పేర్కొన్నారు. కలిచేడులో సుమారు 30 లక్షల రూపాయల సొంత నిధులతో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవానికి విచ్చేసిన షేక్ బాబు నూరిద్దీన్ ను చిట్టమూరు మైనార్టీ నాయకులకు పలువురు కలిశారు. ఇప్పటికే సొంత నిధుల నుండి పలు మసీదులు నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించిన షేక్ బాబు నూరుద్దీన్ మసీదు నిర్మాణాలతో పాటు,పేద మైనారిటీల విద్యా అవసరాలకు ప్రాధాన్యతా క్రమంలో ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారని చిట్టమూరు మైనారిటీ నాయకులు పలువురు మేజర్ న్యూస్ కు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్,షేక్ అబ్దుల్,షేక్ లతీఫ్,మత పెద్దలు తదితరులు బాబు నూరుద్దీన్ ను శాలువాలతో సన్మానించి,మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# గ్రీన్ క్లైమేట్ ఫండ్-జిల్లా ప్రాజెక్టు నిర్వహణ యూనిట్ సమావేశం



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రీన్ క్లైమేట్ ఫండ్ – పశ్చిమ తీర ప్రాంతాల క్లైమేట్ రెసిలియంట్ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు కింద తిరుపతి జిల్లాలోని జిల్లా ప్రాజెక్టు నిర్వహణ యూనిట్ సమావేశం తిరుపతిలోని అటవీ సంరక్షణాధికారి కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి సి. సెల్వం, అటవీ సంరక్షణాధికారి, తిరుపతి జిల్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం 2025 సంవత్సరానికి సంబంధించి పులికట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం పరిసర గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టబోయే వాటర్‌షెడ్ అభివృద్ధి జీవనోపాధి కార్యక్రమాలపై సమీక్ష చేయడం, చర్చించటం మరియు వార్షిక కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడం. సమావేశానికి హాజరైన ప్రముఖ అధికారులు ఈ.హారిక, ఉప సంరక్షణాధికారి, అటవీ విభాగం, సుల్లూరుపేట వన్యప్రాణి సంరక్షణ విభాగం షోభన్ బాబు, ప్రాజెక్టు డైరెక్టర్, రాజేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి, తిరుపతి డా. మహమ్మద్ రఫిక్, అటవీ, పర్యావరణ, హవామాన మార్పు మంత్రిత్వ శాఖ, ఢిల్లీ డా. జయంతి, అటవీ, పర్యావరణ, హవామాన మార్పు మంత్రిత్వ శాఖ, ఢిల్లీ సాముయేల్, రాష్ట్ర ప్రాజెక్టు నిర్వహణ యూనిట్ డా. ఎన్. జస్వంత్, జిల్లా సమన్వయ సహచరుడు, ప్రాజెక్టు జిల్లా సహాయక వ్యవసాయ అధికారి, తిరుపతి రెవెన్యూ శాఖ ప్రతినిధులుపాల్గొని ప్రాజెక్టు అమలుపై ప్రస్తుత పురోగతిని సమీక్షించడమే కాకుండా, ప్రస్తుత సంవత్సరానికి ప్రణాళికాబద్ధంగా చేపట్టబోయే కార్యాచరణలపై చర్చించబడింది. వాటర్‌షెడ్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అన్ని శాఖల నుండి ప్రశంసలు పొందాయి. ఈ కార్యక్ర మాలు స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేయగలవని అధికారులు అభిప్రాయపడ్డారు. మత్స్యశాఖ ద్వారా చేపట్టబోయే జీవనోపాధి కార్యక్రమాలపై చర్చించబడింది. ముఖ్యంగా, మత్స్యకారుల ఆదాయాన్ని మెరుగుపరిచే అవకాశాలపై దృష్టి కేంద్రీకరించారు. వ్యవసాయంపై ఆధారపడి తీసుకువచ్చే శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రస్తావించబడింది. స్థిరమైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. అధ్యక్షులు మాట్లాడుతూ జీవనోపాధి అభివృద్ధికి అనేక శాఖలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సముద్ర శీవల్లు సాగు (సీ వీడ్ కల్టివ్షన్), అలంకారిక చేపల సాగు (ఆర్నమెంటల్ ఫిషరీస్) వంటి నూతన అవకాశాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని సూచించారు. అలాగే, మత్స్యశాఖ ద్వారా చేపట్టిన జీవనోపాధి కార్యక్రమాల ప్రస్తుత స్థితిని సమీక్షించి, వాటిని వేగంగా అమలు చేయాలని ఆ శాఖను ఆదేశించారు.



## ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి- ఎస్టీయూ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం డిమాండ్ చేశారు. బుధవారం నాడు వరదయ్య పాళెం మండలంలో వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు– సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల, బత్తల వల్ల నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి15 నెలలు అవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించి తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 25 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కన్వీనర్ ఊడి సుధాకర్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన మూల్యాంకన విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు చింపిరి శ్యామసుందర్, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పిట్టి చెంగయ్య పాల్గొన్నారు.



## అన్యమత ఆలయ నిర్మాణాలు

# మా కాలనీలో వద్దు..

### చెంచులక్ష్మి ఎస్టి గ్రామస్తులు

**రామచంద్రపురం మేజర్ న్యూస్** అన్యమత ఆలయ నిర్మాణాలు మా కాలనీలో వద్దు అంటూ రామచంద్రపురం మండలం నెనూరు సమీపంలో ఉన్న చెంచులక్ష్మి ఎస్టీ కాలనీ వాసులు కూటమి నాయకులతో కలిసి బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రావుని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో అందరూ హిందువులే నివసిస్తున్నామని వేరే మత దేవాలయాలు తమ కాలంలో నిర్మించరాదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ స్పందించి ఆ స్థలం పరిశీలించి ప్రభుత్వ స్థలంగా ఉంటే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు అక్కడ నుంచి వెళ్లారు. కార్యక్రమంలో రామచంద్రపురం మండల బిజెపి మండల అధ్యక్షులు జనార్ధన్ నాయుడు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో

# శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట



**తిరుపతిబ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం కల్యాణ మండపం నందు స్నపన తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్ర మాలు నిర్వహించారు. గురువారం మూల వర్లకు, ఉత్సవర్లకు ఉప సన్నిధిలో పవిత్ర సమర్పణ చేపడుతారు. అనంతరం విమాన ప్రాకరం, ధ్వజస్తంభం, మాడ వీధులలోని శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపడుతారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్, చిన్న జీయర్లు, టిటిడి డిప్యూడీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.





## చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డులో వైభవంగా వినాయక చవితి వేడుకలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి పట్టణంలోని ఆర్‌ఎఫ్ రోడ్డులో జరుగుతున్న వినాయక చవితి వేడుకలు భక్తిభావం, ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ఇక్కడ ప్రతిష్ఠించిన భారీ వినాయక విగ్రహం, ఆయన ఆకర్షణీయమైన అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆర్‌ఎఫ్ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాల్లో వినాయక చవితి రోజు నుంచి గత ఎనిమిది రోజులుగా స్వామివారికి మూడు పూటలా నైవేద్యం సమర్పిస్తూ ఉన్నారు. ఈ క్రమంలో ఆర్‌ఎఫ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. ఆర్‌ఎఫ్ యూత్ యువత ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. బుధవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆర్‌ఎఫ్ రోడ్డు యూత్ సభ్యులందరూ కలిసి భక్తులకు అన్నం వడ్డించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని సేవలు అందించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకలు పండుగ ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, స్థానికుల మధ్య ఐక్యతను చాటుతున్నాయి.



# నాలుగు జిల్లాల బిసి సంక్షేమ అధికారులకు సెన్స్ డైజేషన్ కార్యక్రమం

### అధికారులు నిబద్దతో, అంకిత భావంతో పనిచేయాలి
### బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి పి.సత్యనారాయణ పిలుపు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాయలసీమకు చెందిన తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాల్లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ లోని జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులకు ఒక రోజు "సెన్స్ డైజేషన్ కార్యక్రమం " తిరుపతి తుడా ఆవరణం కచ్చపి ఆడిటోరియంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆ శాఖ ఎక్సఫిషియో కార్యదర్శి పి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ అధికారులు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం, విద్యాభివృద్ధి కోసం పాటు పడాలని, వసతి గృహ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి బాగోగులు పట్టించుకోవాలని, సంక్షేమ అధికారులు పనిచేసే చోట నివసించాలని , వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సంక్షేమ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి సి సంక్షేమ డైరెక్టర్ ఏ. మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాలలో ట్యూటర్లను నియమించి మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వసతి గృహ నిర్వహణ పట్ల అలక్ష్యం తగదని, విధి నిర్వహణలో అలసత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహాలలో మెనూ తప్పకుండా అమలు చేయాలని, వసతి గృహ విద్యార్థుల చదువు పట్ల జాగరూకత కలిగి ఉండాలని కోరారు. వసతి గృహాల మరమ్మత్తులకు అవసరమైన నిధులు మంజూరు చేసామని, గతంలో పెండింగ్ బిల్లులు అన్నీ చెల్లించామని, ప్రతి వసతి గృహానికి ఇన్వెర్టర్, వంట పాత్రలు, నీటి శుద్ధ జల యంత్రాలు సరఫరా చేసామని, విద్యార్థులకు క్రీడా పరికరాలు, ఆట వస్తువులు సరఫరా చేస్తామమని, ఈ విద్యా సంవత్సరానికి దుప్పట్లు, కార్పెట్లు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ డి చంద్ర శేఖర్ రాజు మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు వారం వారం పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం చేసి మంచి ఫలితాలు సాధించాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలకు వచ్చేలా పాటు పాడాలని కోరారు. సంక్షేమ అధికారులకు జాగృతం చేయడానికి విచ్చేసిన పద్మావతి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు పెంపొందించాలని, అవగాహన మెలుకువలు కల్పించాలని కోరారు. తిరుపతి స్విమ్స్ వైద్య కళాశాల గుండె వైద్య నిపుణులు ప్రొఫెసర్ వనజ మాట్లాడుతూ విద్యార్థులలో మంచి ఆరోగ్యం, యోగా, ధ్యానం, ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విమ్స్ డైరెక్టర్ రాఘవేంద్ర మీరా మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పట్ల, చిన్న పిల్లల చట్టాలు, వారిని ఏ విధంగా చూసుకోవాలో, చిన్న పిల్లల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలని, వారికి రక్షణగా ఉండే చట్టాలపట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా బి సి సంక్షేమ సాధికారతా అధికారి యం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ, కాళ, హస్తి ప్రతిమలు ఊగేరింపు

### పవిత్ర ఉత్సవాలు ప్రారంభం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం నుండి పవిత్రోత్సవాలు ప్రారంభిం చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు బుధవారం నుండి ఆదివారం వరకు వైభవంగా నిర్వహిస్తారు. లోబావి భరద్వాజ తీర్థంలో భరద్వాజ మహర్షికి శ్రీ, కాళ, హస్తి ప్రతిమలకు ప్రత్యేక అభిషేకాలు హారతులు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీకాళ హస్తి పట్టణం నాలుగు మాడ వీధులలో శ్రీ , కాలా, హస్తి ప్రతిమలు ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారు లు వేద పండితులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసమే సభలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి కోసమే టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో



సభలు నిర్వహి స్తోందని టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కుప్పం మండల పరిధిలోని నడుమూరు పంచాయతీ,పైనాసి గ్రామం నందు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలను అన్నీ రంగాలలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిట్టిబాబు, సర్పంచ్ జెకె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీలో ప్రభుత్వం సరికొత్త మార్పులతో స్మార్ట్ రైస్ కార్డులను తీసుకొచ్చింది. కుప్పం మండల పరిధిలోని మిట్టపల్లి పంచాయతీ,మిట్టపల్లి గ్రామంలో స్మార్ట్ రైస్ కార్డులును తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారుల ఇబ్బందులను తొలగిస్తూ స్మార్ట్ రైస్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. సాంకేతిక సమస్యలకు అడ్డుకట్టు వేసేలా.. రాజకీయ ప్రచారానికి తెర దించేలా స్మార్ట్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిం చింది అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు చలపతి, 7 వ క్లస్టర్ ఇంచార్జి హైదర్, షబీర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ, అక్రమ తరలింపులపై ప్రత్యేక నిఘా పెట్టి పారదర్శకంగా ఎరువుల సరఫరాకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరతా రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒక లక్ష్యం మేరకు అన్ని జిల్లాలలో ఎరువులను అందిస్తున్నామ న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 94 వేల 892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఆధార్ ద్వారా ఏ రైతుకు ఏ మేరకు యూరియా అవసరమో ఆ మేరకు ఎరువులు అందిస్తున్నామన్నారు. చిత్తూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలో ఎరువుల సరఫరా వివరాలను వివరించారు. జిల్లాలో ముందస్తుగా తీసుకున్న చర్యలు కారణంగా ఎరువుల లభ్యతకు ఎటువంటి కొరత లేకుండా అన్ని చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఖరీఫ్ సీజనుకు గాను జిల్లాలో గల ఎరువులు విక్రయదారులు అందరితో సమావేశము నిర్వహించి, ఎరువులు అమ్మకముల పై తగు సూచనలు జారీ చేయడం జరిగిందని, నిరంతర పర్యవేక్షణలో జిల్లా లో మునుపెన్నడూ లేనివిధముగా రైతులందరికీ ఎరువులు సక్రమముగా అందించుట జరుగుచున్నదన్నారు. ఖరీఫ్ సీజనుకు మొత్తము ఎరువులు 28183 అవసరం కాగా వీటిలో 15000మెట్రిక టన్నులు యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 13396 మెట్రిక టన్నులు సరఫరా జరిగింద న్నారు. ప్రస్తుతం 2600టన్నులు యూరియా జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. ఇంతవరకు 200 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాగా, మరో 1500టన్నులు రానున్న దన్నారు. ఎరువులలో 70 శాతం ప్రభుత్వం ద్వారా అంటే ప్రభుత్వానికి చెందిన 313 ఆర్.బి.కెల ద్వారా,10 సొసైటీలు, 3 డిసిఎంఎస్ కౌంటర్లు ద్వారా మిగిలిన 30శాతం ప్రైవేటు డీలర్ల ద్వారా పగడ్బందీగా పంపిణీ చేయుట జరుగుతున్నద న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి మురళి కృష్ణ, అగ్రికల్చర్ సహాయ సంచాలకులు సుజాత పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం 30 వ వార్డులోని రిజర్వాయర్ కాలనీ, ఆయుర్వేదిక్ హాస్పిటల్, స్విమ్స్ కూడలి ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుధ్య పనులను పరిశీలించారు. నిత్యం.చెత్త సేకరణకు వాహనాలు వస్తున్నాయా? తదితర విషయాలను నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకు న్నారు. కమిషనర్ మాట్లాడుతూ చాలా మంది తమ ఇండ్లలోని చెత్తను బయట పడేసి బాధ్యత లేకుండా ఉంటున్నారని అన్నారు. ప్రతి రోజూ





మీ ఇంటి వద్దకు వచ్చే తమ వాహనాలు, సిబ్బందికి చెత్త అందించి నగర శుభ్రతకు సహకరించాలని అన్నారు. అలాగే కాలువల్లో చెత్త వేయడం వలన అవి బ్లాక్ అయ్యి రోడ్లపైకి నీరు వచ్చి ప్రజలకు ఇబ్బంది అవుతోందని అన్నారు. ఆయుర్వేద హాస్పిటల్ వ్యర్థాలు కాలువల్లో వేయొద్దని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధు, శిల్ప, ఏ సి పి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## యూనివర్శిటీ ఉన్నతకి తోడ్పడాలి : జాయింట్ రిజిస్టర్ చంద్రయ్య






**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవిర్భావం నుంచి దినదిన అభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులు, ఉద్యోగులు సమష్టి కృషి చేస్తూ పయనిస్తున్న యూనివర్సిటీ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఎస్వీయు జాయింట్ రిజిస్టర్ బి.చంద్రయ్య పిలుపునిచ్చారు. ఎస్వీయూ 71వఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఎస్వీయు హాస్టల్స్ ఎంప్లాయిస్, నాన్ టీచింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాస ఆడిటోరియంలో హాస్టల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ రిజిస్టర్ చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరుకాగా, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్లు డిప్యూటీ వార్డెన్లుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రతిష్టను మరింత పెంచే విధంగా ఉద్యోగులు, హాస్టల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం అనంతరం విద్యార్థులతో క్లాసికల్ డాన్స్, గ్రూప్ డాన్స్, సింగింగ్ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులచే బహుమతులను అందజేశారు. తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల ను ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీ షణ్ముగం, అసోసియేషన్ నాయకులు హాస్టల్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.